శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే మేకపాటి

ఆత్మకూరు ,జనవరి29,ప్రభాతవార్త : వైఎస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాలను సోమవారం ఆత్మకూరులోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేకపాటి తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట ఆలడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం అమరావతి రాజధాని ఏర్పాటు పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహించుకుంటూ పోయారని ప్రజలకు చెప్పిన ఏ హామీ నెరవేర్చకుండా జన్మభూమి కమిటీల పేరుతో ప్రనజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. ప్రజలందరు ఈ విషయాలన్నింటిని గమనించి 2019లో ముఖ్యమంత్రిగా జగనన్న గెలిపించుకున్నారన్నారు. 2019 నుండి 2024 వరకు జగనన్న తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలు, సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, ప్రతి వ్యవస్థను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేశారన్నారు. పేదింటి పిల్లల చదువులకు ఎలాంటి ఆటంకాలు కాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి దగ్గర నుండి విదేశీ విద్య వరకు అమలు చేశారని, రైతులు మండల కేంద్రాలకు వచ్చి ఇబ్బందులు పడకుండా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని ప్రతి ఇంటికి వైద్యం అందించేలా విలేజ్ హెల్త్ క్లినిక్‌లను రూపొందించారన్నారు. ఇలా ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్వపరిపాలనకు జగనన్న పథకాలను ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు, మిగిలిన నాయకులు వక్రభాష్యాలు చెబుతూ నాలుగున్నర సంవత్సరాలు గడిపేశారని గతంలో గుర్తొచ్చిన మాదిరిగానే ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నప్పుడే వారికి ప్రజలు గుర్తుకొచ్చారన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, పోర్టులు, ఎయిర్ పోర్టుల నిర్మాణాలు చేపడతామంటూ బహిరంగ సభల్లో చంద్రబాబు నాయుడు చెబుతున్న మాటలకు జగనన్న అన్ని ఎప్పుడో కట్టేశారంటూ ప్రజలే సమాధానాలు చెబుతున్నారన్నారు. భవిష్యత్తు తరాల గురించి ఆలోచించి మంచి చేసే నాయకుడు జగనన్న అని లోకేష్ పాదయాత్ర ద్వారా , వారి బహిరంగ సమావేశాల్లో ఇది స్పష్టంగా తెలిసిందన్నారు. ప్రజల నమ్మకాన్ని ఒకసారి కోల్పోతే మళ్ళీ సాధించుకోవడం కష్టమని ముఖ్యమంత్రిగా జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి వారి నమ్మకాన్ని సాధించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత నాలుగేళ్ళ కాలంలో వివిధ ఆర్థిక సంక్షేమ పథకాల కింద మహిళలకు 150కోట్లను ముఖ్యమంత్రి అందజేశారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మళ్ళీ గెలిపించుకునేందుకు ప్రచార బాధ్యతను మహిళలే తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో అధికారులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

హత్యానేరం కేసులో ముద్దాయికి మూడేళ్లు జైలు శిక్ష

కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త : టింకరింగ్‌కు సంబంధించి 600 రూపాయలు ఇవ్వాలని పటాన్ చాన్ బాషాతో వాగ్వాదం చేసుకున్న కేసులో నిందితుడు షేక్ ఖాదర్‌బాషా.. చాన్‌బాషాను గుండెలపై తీవ్రంగా గాయపరచడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ కేసులో నిందితుడిపై మోపిన నేరం రుజువు కావడంతో ముద్దాయి ఖాదర్‌బాషాకు 3 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పి. చైతన్య తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని దరానగ సమీపంలో పటాన్ చాన్‌బాషా టింకరింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో 2022 అక్టోబర్ 14వ తేదిన అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న షేక్ ఖాదర్‌బాషా, కళ్యాణ్, సుధాకర్ ముగ్గురు పటాన్ చాన్‌బాషా టింకరింగ్ షాపుకు వెళ్లి ఆటోకు టింకరింగ్ పని చేయించుకున్నారు. టింకరింగ్‌కు ఇవ్వాల్సిన 600 రూపాయలు ఖాదర్‌బాషాను అడగగా.. వారు ఛాన్‌బాషాతో వాగ్వివాదం వేసుకున్నారు. ఈ నేపథ్యంలో చాన్‌బాషా కింద పడగా..ఖాదర్‌బాషా గుండెపై తీవ్రంగా గాయపరచడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు మృతిని కుమారుడు ఖాజా రసూల్ కోవూరు పోలిస్‌స్టేషన్‌లో అదే రోజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి సీఐ రామకృష్ణారెడ్డి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని నిందితులైన ఖాదర్‌బాషా, కళ్యాణ్, సుధాకర్‌లను కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు నిందితుడిపై మోపిన నేరం రుజువు కావడంతో 1వ ముద్దాయి అయిన షేక్ ఖాదర్‌బాషాకు 3 సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. మిగతా కళ్యాణ్, సుధాకర్‌లపై మోపిన నేరం రుజువు కాకపోవడంతో వారిని నిర్దోషిలుగా వదిలేశారు. ప్రాసిక్యూషన్ తరపున కె. రామకృష్ణ వాదించారు.

భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ముత్తుకూరు,జనవరి29,ప్రభాతవార్త రహదారి భద్రతపై ప్రతిఒక్కరికి అవగాహన కలగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదానీ కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్ బాబు వెల్లడించారు.సోమవారం 35వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను పోర్టులో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రహదారిపై ప్రయాణంసాగించేటప్పుడు తప్పక భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.కార్మికులు ఉద్యోగులతో భద్రతా చర్యలు పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అలాగే కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలని సూచించారు.రహదారి సిగ్నల్స్‌ను తప్పక పాటించాలన్నారు.జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా నేటి నుండి వచ్చే నెల 3వ తేదీ వరకు పోర్టులో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్‌హెడ్ గణేష్‌శర్మ,సెక్యూరిటీ డిజియం వెంకటేష్ భాస్కరన్,రామకృష్ణ,మనోహర్‌బాబు,గంగా సతీష్,వేణుగోపాల్‌రెడ్డి,పోన్నివలన్,కెప్టెన్ సాహూ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నెల్లూరు కార్పొరేషన్,జనవరి29,ప్రభాతవార్త

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో నూత నంగా ప్రారంభించిన కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సోమవారం సందర్శిం చారు.కమిషనర్ వికాస్ మర్మత్ జిల్లా కలెక్టర్‌కు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లో వివిధ విభాగాల పనితీరును కమిషనర్ వివరించారు.అత్యా ధునిక సాంకేతికతతో కంట్రోల్ విభాగం ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల సేవలను గురించి కమిషనర్ వివరించారు.అనంతరం ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, టి.పి.ఆర్.ఓ ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

నూతన జోనుగా పదవీ బాధ్యతలు తీసుకున్న ఆదర్శ్ రాజేంద్రన్

నెల్లూరు అర్బన్,జనవరి29,ప్రభాతవార్త జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న రీసర్వే స్వామిత్వ,గృహనిర్మాణాల లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని నూతన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ వెల్లడించారు.సోమవారం కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.కృష్ణా జిల్లా నూజువీడు సబ్‌కలెక్టర్‌గా పనిచేసి నెలూరుజిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్‌రాజేంద్రన్ కేరళ రాష్ట్రంలోని క్లాలికట్‌కు చెందన వారు.ఈయన 2020 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. తొలుత జిల్లా కలెక్టర్ హరినా రాయణన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కలెక్టరేట్లోని పలువురు అధికారులు, సిబ్బంది జాయింట్ కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన నూతన జాయింట్ కలెక్టర్

నెల్లూరు కార్పొరేషన్,జనవరి29 ,ప్రభాత వార్త నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీ కరిం చిన ఆదర్శ్ రాజేంద్రన్ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్‌ను కార్పొరేషన్ కార్యా లయంలోని కమిషనర్ ఛాంబర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా వివిధ అంశాలను వారు చర్చించారు.

నెల్లూరు జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ బదిలీ

నెల్లూరు అర్బన్,జనవరి29, ప్రభా త వార్త నెల్లూరు జాయింట్ కలెక్టర్ రో ణంకి కూర్మనాథ్ బదిలీ అయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయనను డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగం డైరెక్టర్‌గా నియమించారు. కూర్మనాథ్ సానంలో నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ను నియమించారు.సోమవారం నెల్లూరుకి వచ్చిన జిల్ల నూతన జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌ను కలిసి తిరిగి ఆర్అండ్‌బీ వసతి గృహానికి వెళ్లారు.

వైఎస్సార్ ఆసరా నాల్గో విడత నగదు జమ

తోటపల్లిగూడూరు, జనవరి 29, ప్రభాతవార్త రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాల్గు విడుతలుగా విజయవంతంగా విడుదల చేసి మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. టీపీగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ నాల్గో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 11 నాటికి 7.98 లక్షల మహిళాసంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తానినన నాలుగు విడతలలో చెల్లిస్తానని, హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు. ఈ మేరకు జిల్లాలో నాలుగో విడత వైఎస్సార్‌ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు రూ.270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో నాలుగు విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది మహిళలకు 1074.39 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 4,063 గ్రూపులకు 122.37 కోట్లు జమ చేశారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వివరించారు. తోటపల్లిగూడూరు మండలానికి సంబంధించి నాల్గో విడత వైఎస్సార్ ఆసరా ద్వారా 7521 మంది అక్క చెల్లెమ్మలకు రూ.6.09 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. ప్రతి కుటుంబం వద్దకు వాలంటీర్లు వచ్చి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియజెప్పి వాటిని వారి ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మట్టి రోడ్లు లేకుండా సిమెంటు రోడ్లను, సైడు కాలువలను నిర్మించామని తెలిపారు. తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లను చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూ అందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. చివరిగా పొదుపు గ్రూపులకు రూ.3.20 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను, రూ.4.55 కోట్ల స్త్రీ నిధి చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, ఎంపీడీఓ, ఎంపీపీ ఉపనపల స్వర్ణలత, జడ్పీటీసీ శేషమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు, వైఎస్సార్ ఆసరా లబ్దిదారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాళ్ళు పట్టుకుని కాపాడమని అడిగావు

నెల్లూరు జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం గతంలో చంద్రబాబునాయుడు కాళ్ళు పట్టుకుని నన్ను కాపాడమని అడిగి, ఇప్పుడు ఆయన్నే చర్చకు రమ్మంటావా కాకాణి గోవర్ధన్‌రెడ్డి అంటూ తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించాడు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీమద్యం కేసులో నుండి తనను కాపాడమని రెండేళ్లు చంద్రబాబు ఇంటి చుట్టూ తిరిగిన చరిత్ర నీది కాకాణి గోవర్ధన్‌రెడ్డి అని అన్నాడు. రాత్రి 10గంటలు అయితే ఓ ఎస్టీ పెంచలరెడ్డి చుట్టూ నువ్వు తిరగలేదాని ప్రశ్నించాడు. ఏదిఎమైనా మద్యం కేసులో బయటలకు రాలేదు, నకిలీ డాక్యుమెంట్ల కేసులో జైలుకు వెళ్ళడం తథ్యమన్నాడు. నెల్లూరు రా కదలి రా బహిరంగసభ అనుకున్న సమయం కంటే ఆలస్యమైనా చంద్రబాబు ప్రసంగించిన సభ బ్రహ్మండంగా సాగిందన్నారు. మండుటెండలో ప్రజలు మూడు గంటల పాటు ఆయన ప్రసంగం కోసం ఆసక్తిగా ఉన్నా రన్నాడు. మా బ్రో కంటిచూపు మందగించిందని, ఈ మధ్య కంటిచూపు సమస్యతో బాధపడుతున్నాడని

ఎన్నికల తరువాత జైలుకేకాకాణి కోటి లెక్క పెట్టడానికి నీ ఇంపోర్టెడ్ మిషన్ పంపిస్తావా

సోమిరెడ్డి ఏద్దేవాచేశాడు. సభకు జనాన్ని తరలించేందుకు నాకు ఇచ్చిన కోటిరూపాయలు లెక్క పేట్టేందుకు నీ ఇంపోర్టెడ్ మిషన్ ఇస్తావాని, లెక్క పెట్టి అవి నీకే పంపిస్తా తీసుకోమని సెటైర్ వేశాడు. నేను ఏఊరుకి వెళ్ళినా స్వచ్ఛంధంగా టీడీపీలో చేరేందుకు ప్రజలు ముందుకొస్తున్నారన్నారు. నీఊరుదాటి వ్యవసాయరంగంపై ఒక్క సమీక్ష నిర్వహించిన పాపానపోని నువ్వు చంద్రబాబుని చర్చకు పిలవడం విచిత్రంగా ఉందన్నాడు. కనీసం ఒక్కరైతుకు ఎదురుగా నిలిచుకుని సమాధానం చెప్పేధైర్యంలేని నీతోచర్చాని హేళనగా మాట్లాడాడు. నువ్వుమంత్రిగా వచ్చిన తరువాతే వ్యవసాయశాఖ మూతపడిందని చంద్రమోహన్‌రెడ్డి అన్నాడు. కరువు, వరదలు, భారీవర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఒక్కరోజైనా పలకరించావా, వారి కష్టనష్టాలు తెలుసుకున్నావాని కాకాణి సూటిగా ప్రశ్నించాడు. గ్రామాల్లో ఉన్నవి రైతుభరోసా కేంద్రాలు కాదని, అవి భక్షక కేంద్రాలని మండిపడ్డాడు. ఎరువుల కోసం రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో గ్రామాల్లో అడిగితే తెలుస్తుందన్నాడు. గోవర్ధన్‌రెడ్డి హయాంలో రైతులకి ఒక్క టార్పాలిన్ పట్ట ఇచ్చే దిక్కేలేదన్నారు. తెలంగాణాలో ఏడాదికి రూ.1.60కోట్ల టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చస్తే ఏపీలో రెండు పంటలు కలిసి రూ.50లక్షల టన్నులు దాటలేదని సోమిరెడ్డి తెలిపాడు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అప్పటికే జరుగుతున్న సోమశిల హైలెవల్ కాలువ పనులను కూడా ఆపేశారని ఆయన చెప్పాడు. ఆల్లూరుపాడు రిజర్వాయర్ పనులను కూడా అటకెక్కించారన్నారు. సర్వేపల్లిలో నువ్వురెండోసారి గెలిచి డేగపూడి-బండేపల్లి కాలువ పనులను మూల నపెట్టేశావని గోవర్ధన్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తంచేశాడు. ఇరిగేషన్‌పరంగా జిల్లాలోనే కాక, రాష్ట్రంలో కూడా ఏమి జరిగినా అది టీడీపీ హయాంలోనే జరిగిందని అబద్ధాలు చెప్పడం వైసీపీకి పరిపాటి అయిపోయిందన్నారు.

అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి చర్యలు

నెల్లూరు అర్బన్,జనవరి29,ప్రభాతవార్త స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన అర్జీలు ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో భూములకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని సర్వే అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న,జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి,జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత,జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని,గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు,బాలాంజనేయులు,ఇరిగేషన్‌శాఖ ఎస్ఈ కృష్ణమోహన్,డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్రావు,ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హైనా సుజన్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య,రమేష్‌నాథ్,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భారదేశంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రోల్‌మోడల్

బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త భారతదేశంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రోల్ మోడల్ అని రాజ్యసభ సభ్యులు బీదామస్తాన్‌రావు ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో జరిగిన ఆసరా చెక్కులు పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని ఇంత వరకు చూడలేదని అన్నారు.2 లక్షలా 47 వేల కోట్లు సంక్షేమపథ కాలకు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పే వ్యక్తి కాదని ఆయన ప్రశంసించారు. తెలుగుదేశం హయాంలో పొదుపు మహిళలను కోట్ల రూపాయలు అప్పుల ఉబిలో ముంచి వేశారని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పొదుపు గ్రూపులను ఆదుకున్నారని ఆయన తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో మహిళలను చూస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేని చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపైన ప్రజలలో అభిమానం చూస్తుంటే ఆయన 7 సారి శాసనసభ్యులు గా అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. అనంతరం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు 6వేల 3 వందల 94 కోట్లు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 78 లక్షలా 94169 మంది ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. జగనన్న ప్రభుత్వ 56 నెలలో అక్క చెల్లెమ్మ ఖాతాలలో వివిధ సంక్షేమ పథకాల కోసం 2 లక్షాల 66 వేల 72కోట్లు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం చేసింది మొట్టమొదట మహిళలని ఆయన ప్రశంసించారు. సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే కుల,మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా 2 లక్షల 75 వేల కోట్లు సంక్షేమపథకాలు ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. 33 పథకాలకు 33 పేర్లు పెట్టి విజయవాడలో నేరుగా బటన్‌నొక్కి మీ ఖాతాలలో వేశారు. గతంలో తెలుగుదేశం హయాంలో జన్మభూమి కమీటిలు ఏ పని కావాలన్నా లంచం ఇవ్వాల్సి ఉండేదని అన్నారు. నేడు సచివాలయాలలో వాలింటర్ల తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నారని చెప్పారు.5 సంవత్సరాలలో కనబడని వ్యక్తులు అంతా నేడు పగటి వేషాలు వేసుకొని వస్తున్నారని ఆయన విమర్శించారు. చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్‌కి ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు గుర్తుకు వస్తున్నారని అన్నారు. ప్రజలందరు ఒక్కసారి కుటుంబంలో చర్చ జరగాలని కుటుంబసభ్యులంతా నిర్ణయం ఎవ్వరు సహాయం చేసేరో ఆలోచించాలని అన్నారు.ప్రజలందరు జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. మేము ప్రజలకు సంక్షేమపథకాలు ఇచ్చి,మేలు చేసివుంటేనే మమ్మల్ని ఆదరించాలని ,అలా ధైర్యంగా చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఓటుకు వెయ్యి నుండి రెండు వేలు ఇస్తారంటా ఆడబ్బులు తీసుకొని ప్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నేను ఎమ్మెల్యే అయిన తరువాత బుచ్చిరెడ్డిపాళెంని మున్సిఫాల్టీ చేయించాను. సెంట్రల్ లైటింగ్ వేయించా.డ్రైనేజిలు కట్టించా. సంగం నుండి బుచ్చిరెడ్డిపాళెం వరకు 85 కోట్లతో త్రాగునీటి ప్రాజక్టు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. మేము అభివృద్ధి చేశాం కాబట్టే ప్రజలలోకి ధైర్యంగా తిరుగుతున్నామని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆడుదాం ఆంధ్ర విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. అలాగే పదోతరగతి విద్యార్థులకు విజయోదీపిక అందజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, మెప్మా పీడి రవీంద్రబాబు డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, ఎంపిడిఓ నరసింహారావు,తహసిల్దారు సుధీర్, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,ఎంఇ దిలీప్‌కుమార్, ఎపిఎం లలితారెడ్డి,మెప్మా సిఒ నర్మద, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి,షేక్ షకీలాబేగం, మోర్ల జయంతి, బిట్రగుంట ప్రమీలమ్మ, యానాదిరెడ్డి,శివకుమార్‌రెడ్డి, చీర్ల ప్రసాద్ యాదవ్ ,రామూరు సత్యనారాయ ణ,శ్రీదేవి,నాగరాజు,కంఠా అనంతమ్మ, బెళ్లం మల్లారెడ్డి,పుట్టా లక్ష్మీకాంతమ్మ, గుంటూరు వెంకటేశ్వర్లు, డాక్టర్ అల్లాబక్ష, బట్టా ప్రవల్లిక, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కొవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా బైపాస్‌రోడ్డులో కోటి రూపాయాలతో నిర్మాణం అవుతున్న సిమెంట్‌రోడ్డును ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పైన ఇటీవల రచించిన పాటలకు చిన్నారులు ఆడిన కోలాటం అందర్ని ఆకర్షించింది.

ప్రథమస్థానం సాధించిన బుచ్చి కబడి విజేతలకు ఎంపి,ఎమ్మెల్యే బహుమతి ప్రధానం

బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త : ఆదుదాం ఆంధ్రాలో ప్రథమస్థానం సాధించిన బుచ్చిరెడ్డిపాళెం 4 వవార్డు విజేతలకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, రాజ్యసభసభ్యులు బీదామస్తాన్‌రావు, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కప్పును, షీల్డ్‌ను బహుకరించారు.ఈ సందర్భంగా వారిని అభినందించారు. కబడీలో కోవూరు నియోజకవర్గంలోప్రథమస్థానం రాగా వారిని అభినందించారు. టీంలో క్రీడాకారులైన సందీప్,కార్తీక్, పవన్, టీంను వారు అభినందించారు.వైసిపి మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన జనసేనతోనే సాధ్యం

కావలి, జనవరి 29 ప్రభాతవార్త : అవినీతి రహిత పాలన జనసేన పార్టీతోనే సాధ్యమవుతుందని కావలి జనసేన పార్టీ నేత యం.వి .సిద్దు తెలిపారు. సోమవారం జనంలోకి జనసేన కార్యక్రమాన్ని కావలి రూరల్ మండలం శ్రీరాంపురంలో నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత అభ్యున్నతి కోసం వచ్చే ఎన్నికలలో పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్దిలో కావలి నియోజకవర్గం అట్టడుగున వుందన్నారు. పది సంవత్సరాల పాటు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కొనసాగుతూ 10 కిలోమీటర్లు తుమ్మలపెంట రోడ్డు వేయలేకపోయారని తీవ్రంగా విమర్శించారు. కావలి నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా, రేషన్ బియ్యం మాఫియా, ప్రభుత్వ భూముల కబ్జా, అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ, ప్రజల ఆస్తులను అడ్డగోలుగా అవినీతి చేసి దోచుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. తుమ్మలపెంట రోడ్డులో ప్రయాణం చేయాలంటే ఎంతో నరకంగా వుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి పాలనలో అవినీతి, అరాచకాలు పేట్రేగిపోయాయన్నారు. అభివృద్ధి గాలికొదిలేశారన్నారు. ప్రజలు ప్రశాంతంగా లేరన్నారు. ఈ రాష్ట్రం బాగుపడాలంటే జనసేనకు పట్టంకట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గడపగడపకు జనసేన చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన కావలి రూరల్ మండల అధ్యక్షుడు తిరుపతిస్వామి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి చంటి, కావలి రూరల్ నాయకులు లక్ష్మణ్, రామకృష్ణ, జయరాం, సాయి, విజయ్, జనసైనికులు పాల్గొన్నారు.

చలంచర్ల రాజాకు నివాళులర్పించిన టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి

కావలి, జనవరి 29 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ కావలి పట్టణ అధ్యక్షుడు చలంచర్ల రాజా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సోమవారం స్థానిక 5వ వార్డులోని రాజా నివాసానికి వెళ్లి మృతదేహం పై పూలమాల వుంచి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అండగా వుంటానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన వ్యక్తి చలంచర్ల రాజా అని కొనియాడారు. ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని, కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కావ్య కృష్ణారెడ్డి కోరారు.

చలంచర్ల రాజా మృతి చెందడం ఎంతో బాధాకరం

కావలి, జనవరి 29 ప్రభాతవార్త : కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చలంచర్ల రాజా మృతి చెందడం ఎంతో బాధాకరమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు తెలిపారు. ఆయన మృతి టిడిపి పార్టీకి తీరని లోటు అన్నారు. సోమవారం కావలిలోని చలం చర్ల రాజా నివాసానికి టిడిపి నేతలతో మాలేపాటి వెళ్లారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాల వుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడ్డారని మాలేపాటి కొనియాడారు. పార్టీ కార్యక్రమాలలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన మృతి తీరనిదన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మాలేపాటి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, వార్డు అధ్యక్షులు చిలకపాటి శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యనిర్వహక కార్యదర్శి షేక్ మస్తాన్, తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పట్టణ రైతు అధ్యక్షుడు చిట్టాబత్తిన మాల్యాద్రి, టిడిపి నేతలు ఇగుటూరి మాల్యాద్రి, ఆదినారాయణ, పాలకీర్తి మహేష్, దేవరకొండ నరేష్, రాపూరు విష్ణు, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

విజమూరు,జనవరి29,ప్రభాతవార్త : విజమూరు మండలం శంఖవరం పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాళెంలో వాటర్‌ప్లాంట్‌ను ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పాలన అందిస్తున్నారన్నారు. ప్రతి పల్లెలో మౌళిక సదుపాయల కల్పన సంకల్పంతో జగనన్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారన్నారు. రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందుగా బోరు వేయించి ప్రజలకు శుద్ధి జలాలు అందిస్తారన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధికి దోహదం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజలు మరోసారి ఆలోచించి 2024 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. జగనన్న మళ్ళీ అధికారంలోకి వస్తేనే అమలులో ఉన్న సంక్షేమ పథకాలు అమలులోకి వస్తాయన్నారు. నెల్లూరులో జరిగిన రా కదిలిరా సభకు జనాలు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయన్నారు. ప్రతి పక్ష ముఖ్యనేత బహిరంగ సభ పెడితేనే జనాలు హాజరు కాలేదని దాంతో జగనన్ననే ముఖ్యమంత్రిని ప్రజలు చేస్తారనే నమ్మకం కలిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులురెడ్డి, యువనాయకులు గణపం రమేష్‌రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి, నాయకులు బోగిరెడ్డి ఓబులురెడ్డి, కర్నాటి రామిరెడ్డి, నందిగుంట సర్పంచ్ చిలకల ఖాజారెడ్డి, ఉప సర్పంచ్ టి.మాల్యాద్రి, వార్డు మెంబర్ గోసు వెంకటేశ్వర్లు, ఒరుసు యానాదయ్య, సచివాలయ కన్వీనర్ పి.ఆదెయ్య, శ్రీరాములు, మోట పోతుల శ్రీను, పెద వెంపగయ్య, పిన్నిబోయిన మాల్యాద్రి, దత్తాత్రేయ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రూరల్‌లో జోరందుకున్న వైసీపీ

నెల్లూరు రూరల్, జనవరి 29, ప్రభాతవార్త నెల్లూరు రూరల్‌లో ఎలక్షన్ జోరు మొదలైంది. వైఎస్సార్‌సీపీ ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మార్క్ రాజకీయాలు మొదలు పెట్టేశాడు. ఇప్పటిదాకా సైలెంట్‌గా అభివృద్ధే నా అజెండా అంటూ సాగిన ఆదాల ఇప్పుడు రూటు మార్చారు. ఎన్నికలు సమీపించడంతో యువతను ఆకర్షించి, రూరల్‌లో వైసీపీ బలం పెరిగేలా అడుగులు వేస్తున్నారు. 24వ డివిజన్‌లో 200 మందికి వైసీపీ కండువా కప్పుకున్నారు. ఆ డివిజన్ ఇన్‌ఛార్జీ సనీల్ యాదవ్ ఇసనాకుల సురేందర్ రెడ్డి యాదవ్ సహకారంతో వారి మిత్రబృందం వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవ ప్రదరమైన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పార్టీసీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షులు మంగలపూడి శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే అభివృద్ధి

విజమూరు,జనవరి29,ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని వైసిపి హయాంలో మోసపూరిత అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. సోమవారం విజమూరు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రఘునాధరెడ్డి మాట్లాడుతూ ఆదివారం నెల్లూరులో జరిగిన రా కదిలిరా కార్యక్రమంలో కిక్కిరిసిన జనం సభకు హాజరయితే వైసిపి పేటియం బ్యాచ్ సభ అయిన తర్వాత ఖాళీ కుర్చీలను చూపి జనాలు లేరని మీడియా ముందు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఉదయగిరని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సభకు వచ్చిన జనాన్ని చూసి అయినా మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. కానీ కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి ప్రతిపక్ష పార్టీ నేతలపై బురద చల్లే కార్యక్రమంలో ఆరితేరారన్నారు. ఆదివారం వెంకటాద్రిపాళెంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ హయాంలో 6.4లక్షల రూపాయలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ మళ్ళీ ప్రారంభించి వైసిపి ప్రభుత్వంలోనే ఏర్పాటు చేసినట్లు చెప్పడం విడ్డూరమన్నారు. వాటర్‌ప్లాంట్ బోరుకు మరమ్మత్తులు చేయించి అక్కడున్న శిలాఫలకానికి మునుగు తొడిగి తమ ప్రభుత్వమే నిధులు మంజూరు చేసినట్లు ఆప్రాంత ప్రజలను నమ్మించడం రాజగోపాల్‌రెడ్డి రాజకీయ అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైసిపి కార్యకర్తలకే మరలా కండువాలు కప్పి టిడిపి వారిని పార్టీలో చేర్చుకున్నా మంటూ మీడియా ఎదుట షో చేయడం మంచి పద్ధతికాదన్నారు. విజమూరు మండల అభివృద్ధి విషయంలో నేడు అసత్య ప్రచారం చేస్తున్న వైసిపి నేతలు అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాజావలి, మాజీ పట్టణ అధ్యక్షులు మంచాల శ్రీనివాసులు నాయుడు,యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, బి సినాయకులు జయన్న, తిరుపతాచారి, నీలం పెరుమాళ్, ఎస్సీ సెల్ నాయకులు ఆరికొండ శ్రీనివాసులు, బోరెడ్డి హజరత్‌రెడ్డి , ఓంకారం వేణుగోపాల్ , దుద్దుగుంట శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు , వెన్నపూస చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి టిడిపి శ్రేణులు

విజమూరు ,జనవరి29,ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపి నేతలు వైసిపి వైపు మొగ్గు చూపు తున్నారు. శంఖవరంలో సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి ఆధ్వర్యంలో గ్రామంలోని సుమారు 30కుటుంబాల టిడిపి నాయకులు, కార్యకర్తలు వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై అభిమానంతో రానున్న 2024 ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ నాయకులు , కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి వైసిపిలో చేరుతున్నారన్నారు. శ ంఖవరంలో సర్పంచ్ మల్లీశ్వరి , భోగిరెడ్డి ఓబులురెడ్డిలు గ్రామంలోని నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి గ్రామంలో ప్రతి కుటుంబం వైసిపిలో చేరేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి యువనాయకుడు మేకపాటి అభినవరెడ్డి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, యువ నాయకులు గణపం రమేష్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు మనుబోలుకు మంత్రి కాకాణి రాక

మనుబోలు, జనవరి 29, ప్రభాతవార్త మండల కేంద్రమైన మనుబోలుకు రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింద్ శాఖమంనరతి కాకాణి గొవర్ధన్‌రెడ్డి మంగళవారం మనుబోలు వస్తున్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద పొదుపుగ్రూపు మహిళలకు నాల్గో విడత ఆసరా చెక్కును మంత్రి అందజేయనున్నారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళల కోసం వేదిక ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం అటు అధికారులు, ఇటు వైకాపా నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్ కేపీ కార్యాలయం ఏపీఎం వనజాక్షి సంఘ బంధ అధ్యక్షురాలు కే.నాగమణి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చురుకుగా పనులు జరుగుతున్నాయి. ఇందుకోసం సోమవారం సాయంత్రం సంఘబంధ అధ్యక్షురాలు నాగమణి, వీఓఏలు సునీత, ప్రసన్న, జయమ్మ, సుమతి, సుజాత సమక్షంలో పెద్ద రంగవల్లులను తీర్చుదిద్దుతున్నారు. నాల్గో విడత ఆసరా చెక్కు ఇచ్చే కార్యక్రమంలో మండలంలోని పొదుపు మహిళలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ మొదటి విడత 587 గ్రూపులకు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇపునపడు నాల్గో విడత 603గ్రూపులకు 5952మంది సభ్యులకు 63 లక్షల 9వేల 483 లక్షల రూపాయలను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేయనున్నారు. మనుబోలు పంచాయతీలో 151గ్రూపులకు వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ చేశారు.

బీసీ ఇండస్ట్రీ పాలసీని ఏర్పాటు చేయండి

నెల్లూరు టౌన్, జనవరి 29, ప్రభాతవార్త : బీసీ ఇండస్ట్రీ పాలసీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసి నిరుద్యోగ బీసీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య డిమాండ్ చేశారు. నెల్లూరులోని బీసీ స్టూడెంట్స్ కార్యాలయంలో సోమవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా బీసీ వర్గానికి చెందిన యువత ఉనన్నత విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలు లేక సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు లేనందున ఉన్నత విద్యను అభ్యసించి కూడా షాపింగ్ మాల్స్ వివిధ వాహనాలకు డ్రైవర్లుగా పనిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన యువతకు వారి చదువుల ఆధారంగా రూ.50లక్షల రూపాయలు నుండి కోటి రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు అందజేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కార్యదర్శిగా కే.సుబ్రహ్మణ్యం, ఎస్.విజయ్, సిటీ కార్యదర్శి వి.మహేంద్ర, రూరల్ యూత్ కార్యదర్శిగా కే.రాజాచారిలను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసులు, కే.సుధాకర్, ఎం.ఆంజనేయులు, వి.రమణయ్య, పి.విజయకుమారి, బి.వెంకటేశ్వర్లు, కే.సునీల్ కుమార్, ఏ.అనుదీప్, ఓ.భువన్ తదితరులు పాల్గొన్నారు.

జోసీని కలిసిన రెవెన్యూ అసోసియేట్‌జిల్లా నేతలు

నెల్లూరు అర్బన్,జనవరి29,ప్రభాతవార్త : నూతనంగా,పదవీ బాధ్యతలు తీసుకున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఐఏఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన రెవెన్యూ అసోసియేట్ జిల్లా నేతలు,జాయింట్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి డానియల్‌పీటర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు దాడుల్లో అక్రమ మద్యం విక్రయదారుడు అరెస్టు

ఉదయగిరి,జనవరి29,ప్రభాతవార్త : ఉదయగిరి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన మద్దిశెట్టి వెంకటేశ్వర్లు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంధ్రసేనారెడ్డి 11మద్యం సీసాలు వారి వద్ద నుండి లభించాయని వారు తెలిపారు.విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబు ఆదేశాలమేరకు ఉదయగిరి మండలంలో అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహించి మద్యం అమ్మకం చేస్తే కఠిన చర్యలు చేపడతామని,పోలీసులు దాడులు చేపడతామని తెలిపారు.గ్రామాల్లోని ప్రశాంత జీవిన విధానాన్ని చెరిపే విధంగా చట్టవ్యతిరేక పనులు ఎవరు చేసినా ఉపేక్షించమని ఆయన ఘాటుగా వ్యవహరించారు.ఈ మధ్యకాలంలో పక్కా సమాచారంతో 4గ్రామాల్లో భారీ మొత్తంలో మద్యం పోలీసు దాడులో లభించిందని వారిమీద కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచామని తెలిపారు.గ్రామాలలో బెల్ట్‌షాపులు నిర్వహించేవారిమీద పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని,చట్టవ్యతిరేక కార్యక్రమాలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించమని ఆయన తెలిపారు.అక్రమ ఇసుక,అక్రమ మద్యం నిలువరించాల్సిన ప్రత్యేక విభాగశాఖ ఎలాంటి చర్యలు లేకుండా తనకేమి పట్టనట్లు ఉంటుందని వారి పర్యవేక్షణ సరైన రీతిలో ఉంటే పోలీసులుజరుపుతున్న దాడుల్లో ఇంతమొత్తంలో మద్యం ఎలా దొరుకుతుందని ఉదయగిరి వాసులు చర్చించుకుంటున్నారు.

రజకులను ఎస్సీ జాబితాలలో చేర్పించాలని మహాపాదయాత్ర

నెల్లూరు టౌన్, జనవరి 29, ప్రభాతవార్త : అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాలని డిమాండ్లో జిల్లా కేంద్రమైన తిరుపతిలో అలిపిరి నుండి విజయవాడ వరకు మహాపాదయాత్ర జరుగుతుందని రజక సంఘ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చికలపాటి మాల్యాద్రి పేర్కొన్నారు. అలిపిరి నుండి ప్రారంభమైన ఈ మహాపాదయాత్ర తొమ్మిదో రోజుగా సోమవారం నెల్లూరు చేరుకోవడం జరిగిందన్నారు. ఈ మహాపాదయాత్ర కు నెల్లూరు నగరంలోని వీఆరోసీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తాము స్వాగతం పలికామన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన మహాపాదయాత్ర విజయవాడ చేరుకుంటుందని అక్కడ భారీ ప్రదర్శనగా శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అమ్మవారి పాదాల వద్ద సమర్పించడం జరుగుతుందన్నారు. నేషనల్ ధోని మహాసం అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావుకి నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలపడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అన్నవరపు మల్లేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి మేనిఫెస్టోలో పెట్టాలని వివిధ ప్రధాన రాజకీయ పార్టీలను కోరుతున్నామన్నారు. బీసీ సంఘాల నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాల సుబ్రహ్మణ్యం జిల్లా అధనయక్షులు పలమారి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షులు సలీం, నవనిర్మాణ అధ్యక్షులు తాళ్లూరు రాము, విజయమ్మ, దేగా రవిరాఘవేంద్ర, రజకసంఘాల నుండి పద్మజ, రామచంద్రయ్య, హరిబాబు, బాలకోటేశ్వరరావు, రాధాకృష్ణ, సుబ్బారావు, మదన్, రామయ్య, జగన్నాధం, కొండయ్య, బుజ్జయ్య, పెంచలయ్య, అన్ని సంఘాల నుండి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరై మహాపాదయాత్ర విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

పెరమాళ్లపాడులో ఎన్ఎస్ఎస్ క్యాంపు

చేజర్ల జనవరి 29 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని పెరమళ్ళపాడు గ్రామంలోని విలేజి హెల్త్ క్లినిక్‌లో చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించి చెట్లు నాట డం,పరిశుభ్రం చేయడం జరిగింది.అలాగే వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపుకు వచ్చినటువంటి రోగులకు మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు,వైద్యసిబ్బంది,ఎంఎల్‌హెచ్‌పి శ్రీవిద్య విద్యార్థులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు రూ.5వేలు ఫించన్ ఇచ్చి ఆదుకోవాలి

నెల్లూరు అర్బన్,జనవరి 29,ప్రభాతవార్త జగనన్న డప్పు కళాకారులకు రూ.5వేల ఫించన్ ఇచ్చి ఆదుకోవాలని దళిత సంఘర్షణ సమితీ జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొ న్నారు.సో మవారం కలెక్టర్ కార్యాలయం ముందు డప్పు కళాకారులతో పాటు పేదడ్రామా కళాకారులు ధర్నా నిర్వహించి కలెక్టర్ హరినారాయణన్‌కు వినతిపత్రం అందజేశారు.స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తానని తెలియజేశారు. అనంతరం దళిత సంఘర్షణ సమితిజిల్లా అధ్యక్షులు మాట్లా డుతూ జగనన్న దళితులపై అనేక అత్యాచారాలు,హత్యలు మీ పార్టీ వారు చేసారని తెలిపారు .కార్పొరేషన్‌లో వేలకోట్ల రూపాయలు తీసుకుని వెళ్లి అమ్మఒడికి వేయించి,మా అభివృద్ధిని తొక్కేసావు కదా అని తెలిపారు.పేద వృద్ధ డప్పు కళాకారులు,డప్పు కళాకారులు,ఇంలాంటి పేద,బడుగు,బలహీన వర్గాలకు సంబంధించిన దళితులు,గిరిజనులు కళను ప్రోత్సహించేవారు లేరని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.శ్రీనివాసులు,బిళ్ల మస్తానయ్య,శివయ్య,వృద్ధ కళాకారులు శివాజీ,ప్రజా నాట్యమండలి కళాకారులు అనేకమంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన మేయర్

నెల్లూరు కార్పొరేషన్, జనవరి 29,ప్రభాతవార్త : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న విద్యా ర్థులకు రానున్న పరీ క్షలను దృష్టిలో ఉంచుకుని స్టడీ మెటీరియల్,జామెంట్రీ బాక్స్,ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులను మేయర్ స్రవంతి జయవర్ధన్ అందజేశారు.కార్పొరేషన్‌లోని మేయర్ ఛాంబర్‌లో సోమ వారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ వికాస్ మర్మత్,విద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు ఎనలేని ప్రాధాన్యత కల్పిస్తూ నాడు-నేడు పనుల ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయడం హర్షణీయమని ప్రశంసించారు.పాఠశాల స్థాయినుంచే ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్పించి పేద విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందిస్తున్న ముఖ్యమంత్రి ఆలోచనలు ఆదర్శనీయమని కొనియాడారు.10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉండేలా పరీక్షలను సునా యాసంగా పాస్ అయ్యేలా మంచి ప్రణాళికలతో పరీక్షా మెటీరియల్ అందిస్తున్నామని తెలిపారు

మా పంట పొలాలకు సాగునీరిచ్చి ఆదుకోండి

బిట్రగుంట, జనవరి 29 ప్రభాతవార్త : బోగోలు మండలంలోని ముంగమూరు, పాతబిట్రగుంట, కొండబిట్రగుంట గ్రామాల రైతులు సోమవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలిసి మా గ్రామాల్లోని పంట పొలాలు పండేందుకు సాగునీరు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బోగోలు మండలంలో పర్యటనలో భాగంగా రైతులతో కలిసి సాగునీటి సమస్యపై చర్చించారు. అనంతరం రైతుల వినతి మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణ్‌లతో మాట్లాడి ప్రతి ఎకరాకి నీరందించి పంట పండించుకునేందుకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఎమ్మెల్యే హామీతో రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

తూపిరి పెంచలయ్య కుటుంబానికి అండగా ఉంటాం

బిట్రగుంట, జనవరి 29 ప్రభాతవార్త : బోగోలు మేజర్ పంచాయతీకి చెందిన వైసిపి సీనియర్ నేత తూపిరి పెంచలయ్య అకాల మరణంతో వారి కుటుంబానికి ఒక కుటుంబ సభ్యుడుగా అండగా వుండి ఆదుకుంటానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. బోగోలులోని పెంచలయ్య ఇంటికి సోమవారం ఆయన వెళ్లి ఆయన కుటుంబ సభ్యులతో వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల గుండెపోటుతో పెంచలయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులకే కాకుండా తనకు కూడా వ్యక్తిగతంగా తీరని లోటు అని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే ఎల్లవేళలా అందుబాటులో వుంటానని హామీ ఇచ్చారు.ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ పాల్గొన్నారు.

వాలంటీర్లచే ఆయుష్మాన్ భవ, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

బిట్రగుంట, జనవరి 29 ప్రభాతవార్త : బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో సోమవారం కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన ఆయుష్మాన్ భవ, రాష్ట్ర ప్రభుత్వ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నూతన కార్డులను వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకుని పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు రెండు రోజుల్లోగా కార్డులు పంపిణీ చేసేందుకు వాలంటీర్లు పాటుపడుతున్నారు.

విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

కావలి, జనవరి 29 ప్రభాతవార్త: విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ సోమవారం నుండి ప్రారంభమైనట్లు ఎస్పీడీసీఎల్ కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీ తెలిపారు. విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలు ప్రతిపాదించిన వార్షిక అవసరాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం నుంచి ఎపిఈఆర్‌సి చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున ఆధ్వర్యంలో సభ్యులు టి.రామ్‌సింగ్, వెంకటరామిరెడ్డి, తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించారని తెలిపారు. ఇందుకోసం కావలిలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఈ నెల 29 నుండి నాలుగు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

బాపూజీనగర్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు

కావలి రూరల్, జనవరి 29 ప్రభాతవార్త : కావలి మున్సిపాల్టీ పరిధిలోని 29వ వార్డు బాపూజీనగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ గ్రౌండ్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొని ముగ్గులను పరిశీలించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వార్డు మాజీ కౌన్సిలర్ సూరే మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కావలి బాపూజీనగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కృషి అభినందనీయమన్నారు.ఈ ప్రాంతవాసులు అడిగిన అన్ని పనులు ఆయన చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. 29వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ పెనుమల్లి అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో క్రీడా మైదానం అభివృద్ధికి అధికారులతో పాటు స్థానికులు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ సాయిరామ్, స్థానికులు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, జెసిబి రామిరెడ్డి, వైసిపి 25వ వార్డు ఇన్‌చార్జ్ నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ పొనుగోటి అనూరాధ, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో విజయం సాధించిన కావలి విఎస్‌యు కళాశాల

కావలి రూరల్, జనవరి 29 ప్రభాతవార్త : విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల ఆటల పోటీలలో కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు క్రీడాకారులను అభినందించారు. క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సి.హెచ్.మణికంఠ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై ప్రత్యేక సమీక్ష

కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు ఏర్పాటు చేసిన నాడు-నేడు పథకంపై సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని నాడు-నేడు జరిగే పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు జరుగుతున్న పాఠశాలల్లో ప్రస్తుతం చేపట్టిన పనులు పూర్తయ్యేందుకు ఎంతమేర నిధులు అవసరమవుతాయో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంచనా వేసి నివేదికను తమకు అందజేయాలన్నారు. సాధ్యమైనంత వరకు ఈ పనులు సకాలంలో పూర్తిచేసేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో మండలంలోని నాడు-నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధం !

కావలి, జనవరి 29 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని జనసేన కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి రుషికేష్ హెచ్చరించారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రుషికేష్ మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డికి పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. భీమిలిలో జగన్‌రెడ్డి నిర్వహించిన 'సిద్ధం బహిరంగ సభలో' పవన్‌కళ్యాణ్, చంద్రబాబు ఫోటోలు ఏర్పాటు చేసి బాక్సింగ్ బ్యాగులు పెట్టి వాటిని బాక్సింగ్ ఆడిస్తూ శునకానందాన్ని పొందుతున్నాడని దుయ్యబట్టారు. ఇలాంటి చర్యలు మంచివి కాదని హెచ్చరించారు. జనసైనికులు తలుచుకుంటే జగన్మోహన్‌రెడ్డి ప్లెక్సీలు పెట్టి ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ అన్ని ఆడుతామని హెచ్చరికలు చేశారు. సిద్ధం అనే కార్యక్రమంతో ముందుకు వస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ఓడించేందుకు కూడా ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ఈ విషయం ప్రజలు బహిరంగంగా తెలియజేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో జనసేన, టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఎన్నికల అనంతరం జగన్మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. జగన్‌రెడ్డిని జైలులో పరామర్శించేందుకు చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు కూడా వెళతారన్నారు.సొంత చెల్లెకు కూడా న్యాయం చేయలేని జగన్ ఆ చెల్లిపైనే పోస్టింగ్‌లు పెట్టించడం దుర్మార్గమన్నారు.ఈ రాష్ట్రంలో దోపిడీలు, దుర్మార్గాలు తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు జనసేన, టిడిపి పార్టీలు సిద్ధంగా వున్నాయన్నారు.ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, జనసైనికులు కృష్ణయ్య, బెల్లంకొండ మస్తాన్, బాబు,జాని, షమీ రాజా, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళ పట్టాలు పంపిణీలో అర్హులకు మొండి చేయ్యి

వెంకటాచలం జనవరి 29 ప్రభాతవార్త : జగన్న ఇళ్ళ పట్టాలు పంపిణీలో అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందని,పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయకుండా దనికులు జగనన్న కాలనీలో పట్టాలు పంపిణి చేస్తున్నారని వెంకటాచలం మండల భాజపా అధ్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ ఆరోపించారు.వెంకటాచలం తహశీల్దార్ కార్యలయంలో సోమవారం సీనియర్ అస్టింట్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.అనంతరం అయన మాట్లడుతూ ఎస్సీల కోసం 4.80 ఎకరాలో జగనన్న లేవుట్ వేసి 197 ప్లాంటు వేశారని కేవలం 6 మందికి మాత్రమే పట్టాలు పంపిణి చేశారన్నారు.మిగిలిన పట్టాలను స్థానికి వైసిపి నేత ఇంటిలో పెట్టిలో పెట్టుకోని తమకు అనుకులమైన వారికి కోంత పైకం ఇచ్చిన వారికి మాత్రమే పట్టాలు ఇస్తున్నారని ఆరోపించారు.విషయంపై అదికారులకు,సచివాలయ శిబ్బంది దృష్టికి తీసుకోని వెళ్లిన తమకు వేమిపట్టనట్లు వ్యవహరిస్తూన్నారని తెలిపారు.గ్రామ సభ ఏర్పాటు చేయకుండా పట్టాలు పంపిణి చేయటం ఏమిటిన్ని ప్రశ్నంచారు.గతంతో బీసి కాలనీలో కూడ విదే తరహ వ్యవహరం నడిపారని కుంచె ఆరోపించారు.జగన్న లేవుట్‌లో జరిగిన అవనీతి అక్రమాలుపై అదికారులు చర్యలు చేపట్టాలని కోరారు. తెలియజేసిన

పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

వరికుంటపాడు,జనవరి29,ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి వార్డు సభ్యులందరూ సహకరించాలననీ వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్ అన్నారు.సోమవారం స్థానిక గ్రామ సచివాలయంలో సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీరు,వీధి దీపాలు,శానిటేషన్ వంటి పనులను ఎప్పటికప్పుడు చేయిస్తున్నామన్నారు.అలాగే జలజీవన్ మిషన్ నిధులు గ్రామ పంచాయతీకి మంజరైయ్యాని,ఇంటింటికి కుళాయి వేసి నీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.అలాగే స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తు,ప్రత్యేక శానిటేషన్ పనులను చేపడుతున్నట్లు తెలిపారు.11 రకాల నూతన పనులను చేపడుతున్నట్లు ఆయన వార్డు మెంబర్లకు వివరించారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి సమీర్ శర్మ,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కు తెలియకుండా తీర్మాణాలను ఇవ్వవద్దు

వరికుంటపాడు,జనవరి29,ప్రభాతవార్త : మా గ్రామంలో నూతనంగా చేపట్టే పనులకు సర్పంచ్ కు గాని,వార్డు మెంబర్ల కు తెలియకుండానే గ్రామ పంచాయతీ తీర్మానాలను ఇవ్వటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ మండలంలోని రామాపురం గ్రామ సర్పంచ్ ఆరికొండ పెంచలమ్మ ఆమె తనయుడి చే వినతిపత్రాన్ని ఎంపిడిఓ కి ఇవ్వడానికి రాగా,ఎంపిడిఓ లేకపోవడం,కార్యాలయ సిబ్బంది ఆ వినతి పత్రాన్ని తీసుకునేందుకు నిరాకరించడంతో అతను ఆ వినతి పత్రాన్ని ఎంపిడిఓ ఛాంబర్ వద్ద అంటించారు.ఎంపిడిఓకు ఫోన్‌లో తెలిపినప్పటికి కార్యాలయ సిబ్బంది మాత్రం ఆ అర్జీను తీసుకోలే దని, తామ తెలుగుదేశం పార్టీ కి చెందిన వారము కాబట్టే తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పంచాయతీలో గడప గడప కార్యాక్రమానికి సంబందించిన పనుల కోసం తమకు సమాచారం ఇవ్వకుండానే తీర్మానాలు చేస్తున్నారనీ,కాబట్టి ఎంపిడిఓ తమకు న్యాయం చేయాలనీ కోరారు.సర్పంచ్ గా తాను ప్రతినిత్యం అందుబాటులో ఉన్నాననీ కాబట్టి ఏ పనికైన తనను సంప్రదించవచ్చని తెలిపారు.

జెడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర సమాలోచనలు ....

వరికుంటపాడు,జనవరి29,ప్రభాతవార్త : పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ప్రతి కార్యకర్త కు న్యాయం చేయాల్సిన నేతలు వారిని దూరం పెట్టడం సరికాందటూ జెడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి,అధికారపార్టీ లో ఉన్న కొంత మంది నేతలపై విమర్శలు గుప్పించారు.తాను పదవిలో ఉన్నప్పటికి తమ స్వంత గ్రామంలో చేపట్టే కార్యక్రమాలు గాని,అభివృద్ధి పనులను గూర్చి గాని కనీస సమాచారాన్ని ఇవ్వకుండానే,ప్రోటోకాల్ పాటించకుండా కొంత మంది వ్యక్తులు తమ ఇస్టానుసారంగా వ్యవహరిస్తున్నరనీ అన్నారు.అలాగే విరువూరు ఎంపిటిసి సభ్యురాలు కాశె లక్ష్మిదేవి పట్ల బడానేతలు వ్యవహరిస్తున్న తీరు తనను భాధించిందనీ వాపోయారు.లక్షలు వెచ్చించి పార్టీ కోసం తాను,తన అనుచరులు కష్టపడుతుంటే అధినాయకత్వం తమపై చిన్నచూపు చూడడం దుర్మార్గమన్నారు.గత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ నేతలను ఇప్పుడు ప్రక్కన పెట్టడం పార్టీ కి తీరని నష్టం చేకూర్చుతుందని అన్నారు.పార్టీ విజయం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరితో సమావేశమై తన కార్యచరణను ప్రకటిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో చాలా తీవ్ర పరిణామాలను ఏదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయనీ అన్నారు. ఇప్పటికైనా వైకాపా అధినాయకత్వం దృష్టి సారించి పార్టీ మనుగడను కాపాడాలనీ కోరారు.ఈ కార్యక్రమములో వైఎస్ ఎంపిపి దేవనబోయిన మధు,మాజీ మండల పార్టీ కన్వీనర్లు గంగవరపు పుల్లయ్య నాయుడు,గుంటుపల్లి నాగభూషణం,నేతలు మానం మస్తానయ్య,వెంకటరెడ్డి,కాశె రమేష్,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల పరామర్శలు

కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు మధుసూదన్‌రావు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. ఈ మేరకు సోమవారం టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి మధుసూదన్‌రావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులతో వాకబ్ చేశారు. గ్రామానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. టీడీపీ నాయకులు రవికుమార్, విజయ్, మురళీకృష్ణారెడ్డిలు ఉన్నారు.

జలజీవన్ మిషన్‌పై సమీక్ష సమావేశం

సైదాపురం, జనవరి 29, ప్రభాతవార్త : మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో జలజీవన్ మిషన్, కమ్యూనిటీ కాంట్రాక్టు సిస్టం, ఓరియంటేషన్ ఫోగ్రాంపై ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ జల సంఘం అకౌంట్లు ప్రారంభం, ఆర్వో ప్లాంట్లు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పైపు లైన్ వర్క్‌లు ప్రతి ఇంటికి తాగునీటి కులాయిల ఏర్పాటుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ చరణ్, ఏపీఎం రాధమ్మ, జిల్లా కోఆర్డినేటర్ శర్మ, పంచాయతీ కార్యదర్శులు ఇంద్రాని, శ్రీనివాసులు, మనెమ్మ, సుమలత, రాఘవేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ కార్యాలయంలో సోమవారం కోవూరు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల పిల్లల యొక్క ఎత్తు, బరువులు ఖచ్చితంగా లెక్కించి యాప్ నందు, రికార్డుల నందు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఆట, పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు అందించాలన్నారు. చేపట్టే విధుల పట్ల బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, తదితరులు ఉన్నారు.

సదరంకు వచ్చే వారు తప్పనిసరిగా పత్రాలతో రావాలి

కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త : కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సదరం పరీక్షలకు వచ్చే రోగులు తప్పనిసరిగా వారి వారి ఆరోగ్యానికి సంబంధించిన పత్రాలను తీసుకురావాలని ఆర్థోపెడిక్ డాక్టర్ రవిబాబు తెలిపారు. సోమవారం కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సదరం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సదరం ఆరోగ్య సేవలకు వచ్చే రోగులు మీసేవలో తమ పేర్లు నమోదు చేసుకున్న తర్వాత వారి సెల్‌ఫోన్‌కు వచ్చే మెసేజ్‌ను తప్పనిసరిగా ఒక కాపీ జెరాక్స్ తీసుకురావాలన్నారు. వీటితో పాటు రోగికి సంబంధించిన ఆధార్ కార్డు, రోగానికి సంబంధించిన దృవీకరణ పత్రాలు, ఎక్స్ రేలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఇవి తీసుకు రాకపోతే వారికి వైద్య సేవలు చేయలేమన్నారు. సోమవారం నిర్వహించిన సదరం క్యాంపులో 11 మంది నమోదు చేసుకోగా అందరూ హాజరయ్యారు.

పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కోవూరు,జనవరి 29 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా పిలుపు మేరకు ఈ నెల 9వ తేది నుంచి 3 రోజుల పాటు పల్లెకు పోదాం కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కోవూరు అసెంబ్లీ కన్వీనర్ ఐ. వెంకట రాఘవేంద్ర అన్నారు. కోవూరులోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఈ పల్లెకు పోదాం కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కన్వీనర్ దాసరి ప్రసాద్, కో కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఒక రోజంత పూర్తి సమయాన్ని కేటాయించి ఆ గ్రామంలో ఇంకా ఏమైన సమస్యలు ఉంటే వాటిని నమోదు చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా అర్హత ఉండి వారికి పథకాలు రాకపోతే అటువంటి వారి పేర్లు కూడా నమోదు చేసుకోవాలన్నారు.ఈ మూడు రోజుల పాటు అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా సమిష్టి కృషి జరగాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. రాజేష్, కన్వీనర్ పరసురాం, కోవూరు మండలం బీజేపీ అధ్యక్షుడు సుబ్బారావు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, వి. బాలకృష్ణ, జనార్థన్, మురళి, శ్రీహరి, ప్రసాద్, పెంచలరెడ్డి, వెంకటేశ్వర్లు, ఉన్నారు.

అళహరి సుధాకర్ సమక్షంలో జనసేనలోకి భారీ చేరికలు

కావలి రూరల్, జనవరి 29 ప్రభాతవార్త : కావలి మున్సిపాల్టీ పరిధిలోని 10,11 వార్డులలో సోమవారం తాశిఫ్, మాల్యాద్రి,మనోహర్, లాయర్ సిద్దు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ సమక్షంలో భారీ సంఖ్యలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికి అళహరి సుధాకర్ పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అళహరి మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ మన కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం జనసేన పార్టీని స్థాపించారన్నారు. యుగానికి ఒక పురుషుడు పుడతాడని అలాంటి నిస్వార్థ వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని తెలిపారు. మనందరి బలం పవన్‌కళ్యాణ్ అన్నారు. ప్రస్తుతం వున్న దోపిడీ ప్రభుత్వాన్ని పారదోలాలన్నారు. మన ఇల్లు, పొలాలు కూడా వైసిపి ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. మీ కోసం, మీ పిల్లల భవిష్యత్ కోసం రానున్న ఎన్నికలలో జనసేన, టిడిపి కూటమిని గెలిపించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.పవన్‌కళ్యాణ్ జనసైనికుల కోసం లీగల్ సెల్‌ను ఏర్పాటు చేశారని మీ మీదైనా అక్రమ కేసులు బనాయిస్తే లీగల్ సెల్ అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనసేన అధ్యక్షులు పొబ్బా సాయి, నాయకులు కృష్ణయ్య, నాగార్జున, మస్తాన్, శరణ్, అజయ్, నవీన్, మురళి, ఆలా శ్రీనాధ్, అగస్టిన్, జాని, రాజా,వార్డు నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాల ప్రచారం

నెల్లూరు జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం : నగర నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజనులోని పెద్దబావి సంఘంలో దేశప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్ళి భారతీయ జనతా పార్టీ నేతలు కరపత్రాలను అందిస్తూ వివరించారు. ఈ ప్రచారంలో బీజేపీ నేతలు చిలకపాటి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్‌కుమార్, గంట విజయశ్రీ, మదన్‌అవినాష్, చలువాది కిరణ్‌కుమార్, చిలకా ప్రదీప్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు

బిట్రగుంట, జనవరి 29 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామి పాళెం గ్రామంలో సోమవారం శ్రీ విఘ్నేశ్వర, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సంకట హర చతుర్దశి పురస్కరించుకుని మండల బ్రాహ్మణ అర్చక పురోహితులచే విఘ్నేశ్వరునికి, శివలింగానికి పంచామృ తాభిషేకాలు, రుద్రాభిషేకాలు,భస్మార్చన వంటి కార్యక్రమాల్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అ ధ్యక్షులు బత్తల రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలైన ప్రవాసాంధ్రులు బచ్చు కృష్ణకుమార్, సంధ్యా దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం మండల బ్రాహ్మణ అర్చక పురోహితులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో బోగోలు శ్రీ షిర్డీ సాయిబాబా మందిర సేవకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాల్ని స్వీకరించారు.

27 లక్షలతో ప్లస్ 2 పాఠశాల భవనాలకు శంఖుస్థాపన

బిట్రగుంట, జనవరి 29 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని జిల్లా పరిషత్ బాలికల ప్లస్ 2 ఉన్నత పాఠశాలలో స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 27 లక్షల రూపాయలతో రెండు అదనపు గదులు, స్టేజి నిర్మాణానికి సోమవారం ట్రస్టీ ప్రవాసాంధ్రులైన బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ తన సోదరి స్వర్గీయ అమరా బచ్చు కోరిక మేరకు ట్రస్ట్ తరపున విద్య,వైద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమవంతు సాయంగా నిధులు అందించి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండలంలో కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి అన్నదాన సత్రం, ఇవో కార్యాలయ భవనాల నిర్మాణాలు పూర్తి కావచ్చిందని దానిని త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అల్లూరు ప్రభుత్వాసుపత్రిలో అధునాతన పరికరాలకు విరాళాలు ఇవ్వడంతో పాటు నార్తు ఆమలూరులో అనాధ ఆశ్రయంలో నిర్వహించబడుతున్న పాఠశాల అదనపు గదులకు కూడా నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా పలు సేవా కార్యక్రమాలకు తమవంతు సాయం అందించి జన్మనిచ్చిన బోగోలు మండల రుణాన్ని తీర్చుకునే అవకాశం తమకు కలగడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఆయన వెంట విశ్రాంత ఇంజనీర్ గోపీకృష్ణ,డాక్టర్ ఆనందసాగర్, సాయి సేవకులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి భూ పంపిణీ

ఆత్మకూరు ,జనవరి29,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పం మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అసైన్‌మెంట్ ద్వారా భూపంపిణీ జరిగేలా తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసిన్హా, ఆర్‌డిఒ కురుబ మధులతలతో కలసి ఆత్మకూరు నియోజకవర్గంలోని మండల తహసిల్దార్లు, వైసిపి రెవెన్యూ సమన్వయకమిటీ కన్వీనర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా అర్హత కలిగిన భూమి లేని వారి జాబితాలను తహసిల్దార్లు సిద్ధం చేసిన వాటిని పరిశీలించారు. నియోజకవర్గంలో ఏ ఒక్క అర్హుడికి భూ పంపిణీ జరగకూడదని, అర్హుడయితే తప్పనిసరిగా భూ పంపిణీ జరగాలన్నారు. తహసిల్దార్‌లు తాము సిద్ధం చేసిన జాబితాలను పునఃపరిశీలించి మంగళవారం సాయంత్రానికి ఆర్‌డిఒకు అందజేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఆత్మకూరు నియోజకవర్గంలో భూపంపిణీ చేసేలామాద్దామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున అధికారులు పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలి

పాటూరు(కోవూరు),జనవరి 29 ప్రభాతవార్త : ప్రాథమిక దశ నుంచి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం, చెంచమ్మతోపు, చెక్కిరాల దిబ్బ ప్రాథమిక పాఠశాలలను సోమవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేలా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఏజెన్సీలు కూడా ప్రభుత్వం రూపొందించిన మెనూను సక్రమంగా అమలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో రికార్డులు పరిశీలించి విద్యార్థులతో ప్రత్యేకంగా చర్చించారు.

డాక్టర్ కల్పన ను సత్కరించిన సర్పంచ్ కల్పన

ఉదయగిరి,జనవరి29,ప్రభాతవార్త ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పనారెడ్డిని గండిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన,రమేష్ దంపతులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్పన మాట్లాడుతూ వైస్ ఎంపీపీ గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి,మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య లాంటి నాయకుల చొరవతో గండిపాలెం ఆసుపత్రికి పూర్వవైభవం వచ్చిందని,24గంటలు వైద్యసేవలు అందించే దిశగా నేడు ఆసుపత్రి ఉందంటే దాని వెనుక వారి కృషి ఎంతో ఉందని తెలిపారు.వైద్య విభాగంలో విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం,నిర్లక్ష్యానికి తావులేకుండా డాక్టర్‌శివకల్పనారెడ్డి విధులు నిర్వహిస్తూ తన తోటి సిబ్బందిని కూడా విధుల్లో అంకితభావంతో పనిచేసే విధంగా చొరవ చూపినందుకు ఆమెకు ప్రభుత్వం తరుపున అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని గండిపాలెం గ్రామస్తులందరి తరుపున ఆమెకు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు.డాక్టర్ శివకల్పనారెడ్డి మాట్లాడుతూ గండిపాలెం పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్నప్పటి నుండి తనకు అన్నివిధాలా సహాయపడుతున్న గ్రామస్తులకు, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విధి నిర్వహణలో ప్రతిభ చూపినందుకు గాను అవార్డు రావడం సంతోషంగా ఉందని,ఈ అవార్డు తన బాధ్యతలను మరింత పెంచిందని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తాను,తోటి సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్‌కె సత్తార్,ఎస్‌కె జానీ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కావలి కాలువ కింద వున్న రైతుల్ని ఆదుకోవాలి

కావలి, జనవరి 29 ప్రభాతవార్త కావలి కాలువ కింద వున్న వరిపైరుకు సాగునీరు అందించి రైతుల్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా నేతలు రావి మాల్యాద్రి, గద్దం మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు టి.మాల్యాద్రి, యం.రాధాకృష్ణయ్యలు డిమాండ్ చేశారు.సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ ఏడాది రెండో సారి కురిసిన వర్షాలకు సోమశిల డ్యామ్, సంగం బ్యారేజ్, కనిగిరి రిజర్వాయర్‌లలో నెల్లూరు బ్యారేజి వద్ద మొత్తం 43 టియంసిల నీరు వచ్చి చేరిందన్నారు. ఈ జిల్లాలో 2 లక్షల గొట్టపు బావులు వున్నాయన్నారు. అయితే కావలి కాలువ చెరువుల కింద మేజర్లు, మైనర్లు కింద వేసిన వరి పంటకు, ఆరుతడి పంటలకు నీరు ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీటి సరఫరా విషయంలో సరైన ప్రణాళిక రూపొందించడంలో అధికారులు, పాలకులు ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. దీంతో నిలువ మీద వున్న వరిపైరు కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే చెరువుల కింద మేజర్లు, మైనర్ల కింద వున్న జలదంకి, కావలి, బోగోలు మండలాలకు సాగునీరు విడుదల చేసి నిలువ మీద వున్న వరిపైరును కాపాడాలన్నారు. లేకుంటే రైతులు రోడ్లెక్కి ఆందోళన చేపట్టాల్సి వస్తుందన్నారు.

అధికారంలోకి వస్తే సంక్షేమం, అభివృద్ధి సమానంగా అమలు చేస్తాం

నెల్లూరు జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే సంక్షేమం, అభివృద్ధి సమానంగా అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ తెలిపాడు. సోమవారం నగరంలోని 54వ నియోజకవర్గంలో వెంకటేశ్వరపురంలో నూతన డివిజన్ పార్టీ కార్యాలయాన్ని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు ప్రారంభించాడు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను ప్రజలదృష్టికి తీసుకెళ్ళి ప్రజలకు వైసీపీ చేసిన అన్యాయాన్ని గురించి తెలపాలన్నాడు. నారాయణ గెలిస్తే నగరంలో అభివృద్ధి పునరావృత్తం అవుతుందని, నగర ప్రజల భవిష్యత్తు మారుతుందని అన్నారు. నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందరం కష్టపడి కలిసికట్టుగా పనిచేస్తున్నామని, అది నెలలపాటు కాకూడదని, నారాయణ గెలిస్తే కష్టానికి తగిన ఫలితం వచ్చినట్లేనన్నాడు. రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు, జహీర్, షఫీ, సుధాకర్‌రెడ్డి, రావగిరి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన అబ్దుల్‌అజీజ్

నెల్లూరు జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం రూరల్ నియోజకవర్గం జొన్నవాడ సమీపంలో ఉన్న దొడ్ల డైరీ వద్ద వేగంగా వస్తున్న కారును, ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పాతవెల్లంటి గ్రామానికి చెందిన ముగ్గురికి తీవ్రగాయాలైయ్యాయి. చికిత్స పొందుతూ ముగ్గురిలో ఒకరు మృతిచెందాడు. మిగతావారు నగరంలోని బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మస్తానయ్య, కృష్ణయ్యలను నెల్లూరు పాం మెంటు టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ సోమవారం పరామర్శించాడు. మృతి చెందిన శీనయ్య భౌతికకాయాన్ని ఆ ఆసుపత్రిలోని మార్చురీలో సందర్శించి, వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢసానుభూతిని తెలిపి ధైర్యం చెప్పాడు.

గెలిచాడు, ప్యాలెస్‌కే పరిమితమయ్యాడు

నెల్లూరు జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో పోటీచేసి గెలిచి, ఆయన ప్యాలెస్‌కే పరిమితమై, ప్రజల అభ్యున్నతిని మరిచిపోయాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ విమర్శించాడు. సోమవారం నగరంలోని 46,47 డివిజన్లలోని పలు ప్రాంతాలలో బాబుష్యూరిటీ- భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించి టీడీపీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను స్థానికులకు నారాయణ వివరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీని అభివృద్ధి చేయాలంటే, అందుకు తగిన తెలివి ఉన్న ఏకైకనాయకుడు చంద్రబాబునాయుడేనని కొనియాడాడు. నాయకుడు అనేవ్యక్తి ప్రజల మధ్య తిరిగితేనే, వారి సమస్యలు అర్థం అవుతాయన్నాడు. ప్యాలెస్ జల్సాలు చేసేవ్యక్తికి ప్రజల బాధలు ఎలా తెలుస్తాయని ఆయన ప్రశ్నించాడు. ఎవరో నలుగురు ఇచ్చే సలహాలతో ఆరాచకపుపాలనను సాగిస్తూ, ప్రజల్ని తీవ్ర ఇబ్బందులు పాలుచేస్తున్నాడని మండిపడ్డాడు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పన్ను లపేరుతో ప్రజలపై విపరీతమైన భారాన్ని మోపుతున్నారని నారాయణ విమర్శించాడు. సీఎంకి అవగాహన లేక రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నాడు. పాలన ఇలాగే కొనసాగితే మనపిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. దీంతో మనరాష్ట్రం మరో శ్రీలంక అవుతుందన్నాడు. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తేనే వైనా, జపాన్‌ల దేశాలలా అభివృద్ధివధంలోకి వస్తుందన్నాడు. జగన్‌వల్ల పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం మన ధౌర్భాగ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని, ప్రజలకు సుపరిపాలనను అందిస్తామని ఆయన స్థానికులకు హామీఇచ్చాడు. అయితే సాక్షిపేపర్‌లో మాత్రం సభ అయిపోయిన తరువాత ఖాళీ కుర్చీలఫోటోలను తీసి, సభ అట్టర్‌ప్లాప్ అయిందని రాయడం సిగ్గుచేటన్నాడు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, ముప్పాళ్ళ విజేతరెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, కోకు మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, దశరధరామిరెడ్డి, మణికుమార్‌రెడ్డి, పూర్ణ కళాధర్, శోభన్ బాబు, మణిశంకర్, రామనాథం, రవికుమార్‌చౌదరి, వేణుగోపాల్, కొండస్వామినాయుడు, ప్రభాకర్‌రెడ్డి, గులాం హుస్సేన్, సునీల్, వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక ప్రగతి -ఎమ్మెల్యే

మర్రిపాడు ,జనవరి29,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మర్రిపాడులో వైఎస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆసరా వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వారితో స్వయంగా మాట్లాడారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019లో పాదయాత్ర సమయంలో జగనన్న మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణ మాఫీ నగదును అందజేయడం జరిగిందని ఒక్క మర్రిపాడు మండలంలోనే నాలుగు విడతల్లో 18కోట్లు వైఎస్ఆర్ ఆసరా ద్వారా అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే 2శాతం మంది మాత్రమే రుణాలు కట్టలేకపోయారని గతంలో ఇది 18శాతంగా ఉండేదని, జగనన్న మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేయడంతో దేశంలోనే మన రాష్ట్ర స్వయం సహాయక బృందాలు మొదటి స్థానంలో నిలిచారన్నారు. ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరించి రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటూ ఆఖరి సంవత్సరంలో ఇచ్చిన హామీల్లో కొన్నింటవిని అమలు చేస్తామంటూ ప్రజల ముందుకు వచ్చిన వారికి సరైన బుద్ధి చెప్పడం జరిగిందని 2019లో అధికారంలోకి వచ్చిన జగనన్న తొలి ఏడాది నుంచే సంక్షేమం, అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకువచ్చారన్నారు. ఇలాంటి సంక్షేమ ముఖ్యమంత్రిని ప్రజలంతా ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి అభ్యర్థుల విజయం సాధించే ప్రజలే ముందుండి ప్రచారం నిర్వహిస్తారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

జీజీహెచ్ సెక్యూరిటీపై దాడి

నెల్లూరు జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని ప్రభుత్వపెద్దాసుపత్రి (జీజీహెచ్)లో వాహనాల నిలుపుస్థలంలో విషయమై మాటామాటా పెరిగి ఒక సెక్యూరిటీపై దాడిచేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. దీంతో సెక్యూరిటీలందరూ ఎకమై దాడిచేసిన వ్యక్తిని అరెస్టు చేయాలంటూ ఆ ఆసుపత్రిలోనే ధర్నా చేపట్టారు. ఆసుపత్రిలోనే ప్రసూతి విభాగం నందు ఒక స్టాఫ్‌నర్సు భర్త అక్కడికి బైకుపై వచ్చారు. సెక్యూరిటీ సయ్యద్‌బాషా వాహనాన్ని అంబులెన్స్‌కి అడ్డంగా పెట్టొద్దని, పార్కింగు స్థలంలోనే ఉంచాలని కోరాడు. దీంతో అక్కడి స్టాఫ్‌నర్సు భర్త ఎక్కడ పార్కింగు చేయాలో నాకు తెలియదా అంటూ దురుసుగా మాట్లాడాడు. అలా మాట్లాడవద్దని సెక్యూరిటీ గట్టిగా చెప్పడంతో అతనిపై దాడిచేసి చేతితో కొట్టాడు. దీంతో సమీపంలోని మహిళా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుగావచ్చి అతనిని కాపాడారు. అనంతరం దాడికి గురైన వ్యక్తి చికిత్స పొందుతున్నాడు. దాడికి గురైన సయ్యద్‌బాషాకి న్యాయం చేయాలని కోరుతూ, ఈ విషయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తగిన చర్యలు చేపట్టాలని ధర్నాకు దిగారు. దాడిచేసిన వ్యక్తిపై పోలీసు కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో సైతం పలుమార్లు సెక్యూరిటీ సిబ్బందిపై దాడులు జరిగినా, అధికారులు పట్టించుకోలేదంటూ వారు ఆవేదన వ్యక్తంచేశారు. బాధితుడికి న్యాయం జరగకపోతే విధులను బహిష్కరిస్తామని స్పష్టంచేశారు. అనంతరం సూపరింటెండెంట్ సిద్దానాయక్‌కి వినతిపత్రాన్ని అందచేసి, బాధితుడికి తగు న్యాయం చేయాలని అందులో కోరారు. ఈ కార్యక్రమంలో వారికి మద్దతుగా సెక్యూరిటీ అసోసియేషన్ నాయకుడు మనోజ్‌కుమార్, రామానుజులు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరి అబివృద్ధి జరిగింది మేకపాటి కుటంబంతోనే

కలిగిరి, జనవరి29, ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గంలో అబివృద్ధి జరిగిందంటే అది ఒక్క మేకపాటి వారి కుటుంభంతోనే నని మిగిలిన పార్టీలు కుంబకోణాలతోనే పాలన సాగించాయని వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి తెలిపారు.సోమవారం పొదువు మహిళల 4వవిడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మేకపాటి ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి వచ్చిన అతిదికి పొదువు మహిళలు పెద్దఎత్తున స్వాగత సత్కారాలు గావించారు.కలిగిరి జడ్పీహైస్కూల్లో జరిగిన ఈకార్యక్రమంలో రాజగోపాలరెడ్డికి పొదువు మహిలలు కోలాటాలు, హారతులతోస్వాగతం పలికారు. సభాస్తలికి చేరుకోగానే థ్యాంక్యూ సియంపార్ అంటూ ప్లేకార్డులు చేతబూని స్వాగతం పలికారు.అనంతరం ఆసరాచెక్కులపంపిణీ చేసిన మేకపాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచిత్రపటానికి పొదువు హహిళలతో కలసి క్షీరాభిషేకం కార్యక్రమంలో పాల్గొని కేక్‌కటచేసి పొదువు మహిళలకు తినిపించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎందరో ఓట్లకోసం ఎన్నో వాగ్దానాలు చేసి ఎన్నికల అనంతరం వాటిని మరిపోతారన్నారు. కానీ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో చేసిన వాగ్దానాలన్నింటీ నెరవేర్చి మాటిచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. చంద్రబాబు సియంగా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిపొదువు మహిళలకు రుణ మాఫీ చేయనందున పొదువు హహిళలకు రుణాలు పుట్టక ఇబ్బందులు పడుతున్నారని అదే జగనన్ పాలనో ఒక్కో పొదువు సంగం ఈ నాడు ఏపరపతి లేకుండానే రు. 20లక్షలవరకూ రుణాలు పొందుతున్నారంటే ఇంతకన్నా రుజువులు ఏంకావాలన్నారు. జగనన్ చెప్పిన విదంగా 4సంవత్సరాలలో మొత్తం 78.94 లక్షల మంది అక్కా చెల్లిం‌మ్మల ఖాతాల్లో రు.25,571కోట్ల రూపాయల లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.అభివృద్ధి అంటే ఇంతకన్నా ఏమి కావాలనిప్రతిపక్షాల్ని సూటిగి ప్రశ్నించారు.రాబోయే 2024ఎన్నికల్లో ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మకుండా జగన్‌ను ముక్యమంత్రిగా తనను ఉదయగిరి యంఎల్‌ఏగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో మేకపాటి అభినయ్యరెడ్డి,కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి మండల కన్వీనర్‌కాటం రవీంద్రారెడ్డి,పొదుపుసంఘాల ఎపియం సుజాత, సిసిలు లక్ష్మీనరశింహం పొదువు సంఘాల లీడర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లాల్‌దర్గా కాలువ నిర్మాణం చేపడతాం

నెల్లూరు జనవరి 29, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే లాల్‌దర్గా కాలువపనుల నిర్మాణాలను చేపడతామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నాడు. సోమవారం నగరంలోని 42వ డివిజను పరిధిలోని ఖుద్దూస్‌నగర్‌లో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే తమబిడ్డలు ఉద్యోగాలకోసం వలసలు వెళ్ళాల్సిన అవసరం రాదన్నాడు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో చంద్రబాబునాయుడు దిట్టన్నాడు. టీడీపీ హయాంలో ఇళ్ళులేని ప్రతిఒక్కరికి టిడ్కో ఇళ్ళు నిర్మించామని, ఈ వైసీపీ ప్రభుత్వం ఆ ఇళ్లను కూడా పేదలకు అందిచకుండా ఆపేసిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. ఆడ్డబిడ్డలు ఉన్నతంగా ఉండాలంటే, ఈ ప్రాంతంలో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేశామని, దానిని వైసీపీ నాయకులు చికెన్ సెంటర్‌గా మార్చేశారని అజీజ్ తన బాధని వ్యక్తంచేశాడు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆ సెంటర్‌ని మరలా ప్రారంభిస్తామన్నాడు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నారాయణని గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మహమ్మద్‌జాఫర్‌షరీఫ్, మొయినుద్దీన్, హయాత్‌బాబా, ఖలీల్, జాఫర్‌మొహిద్దీన్, కాలేషా, ఖాలీద్, గాయాజ్, మున్నా, గౌస్‌బాసా పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న చలో విజయవాడను విజయవంతం చేయండి

ఉలవపాడు,జనవరి29,ప్రభాతవార్త ఉపాధ్యాయులు,ఉద్యోగులు దీర్ఘకాలికంగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని బిటిఎ చేపట్టిన మూడుదశల ఉద్యమంలో భాగంగా సోమవారం ఉలవపాడు మండలం పెద్ద పట్టపుపాలెం ఉన్నతపాఠశాల నందు భోజన విరామ సమయంలో చలో విజయవాడ కార్యక్రమం కరపత్రం ఆవిష్కర కార్యక్రమంలో బిటిఎ మండలశాఖ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఉలవపాడు మండల బిటిఏ మండల అధ్యక్షులు పున్నేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు.ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని బిటిఏ మూడోదశలో ఉధ్యమాన్ని చేపట్టిందని,వచ్చేనెల 5వ తేదీన విజయవాడలో చలో ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని,ఈ ధర్నా కార్యక్రమాన్ని మండలంలోని ఉపాధ్యాయులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీటీఏసీనియర్ నాయకులు సుదర్శి భాస్కర్ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే సమస్య పరిష్కారం సాధ్యమవుతుందని అందరూ ఫిబ్రవరి 5న జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పున్నేపల్లి శ్రీనివాసులు,ప్రదానకార్యదర్శి ధన్యాసి మురళీమోహన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీంభాషా,సుదర్శి భాస్కర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు,మండలనాయకులు దాసరి బాలయ్య,కోటేశ్వరరావు,మహిళా కార్యదర్శి దార్ల రాధాకుమారి,పెద్దపట్టపుపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆత్మకూరు,జనవరి29,ప్రభాతవార్త : మండలంలోని పడకండ్లలో నవంబర్ 30న మృతిచెందిన కల్లుగీత కార్మికుడు బడికాల ప్రభాకర్ కుటుంబానికి గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వర్గీయ కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశయ సాధన కోసం 20వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. సోమవారం గౌడసంఘం జిల్లా ప్రధాన కార